# ప్రగతి పథంలో
# ఆంధ్రప్రదేశ్ ఉపాధికల్పన









# ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

## ఉపాధికల్పన

### విజన్ 2020 - లక్ష్యాలు

- వ్యవసాయం, పారిశ్రామిక, సర్వీసు రంగాలలో రాష్ట్రం గణనీయమైన ప్రగతి సాధించి పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలకు పుష్కలంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

- గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వ్యవసాయం ద్వారా లాభదాయకమైన జీవనోపాధి లభిస్తుంది. పౌల్ట్రీ పరిశ్రమ, ఫుడ్ ప్రాసెసింగ్, చేపల పెంపకం తదితర కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధితోపాటు ఈ రంగాలలో చిన్నతరహా పరిశ్రమలు సొంతంగా నెలకొల్పుకొనే అవకాశాలు మెరుగవుతాయి.



- పట్టణ ప్రాంతాల్లో నివసించే వారు ఎగుమతుల సంస్థలు, దుస్తుల తయారీ కేంద్రాలు, నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగాలు, ట్రావెల్ ఏజెన్సీలు, టూరిజం ఆఫీసులు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కంపెనీలు తదితర సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందుతారు.

- నగరాల్లోను, గ్రామాల్లోను రిటైల్ అవుట్‌లెట్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇతర సేవలు పెరిగే అవకాశం వుంది.

- వీరంతా ఉద్యోగాలు, వ్యాపారం చేసుకోవడానికి వీలుగా అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని సమకూర్చడంతోపాటు వృత్తి విద్యావకాశాలు, నైపుణ్యత పెంచడం, సాంకేతిక సహాయం అందజేయడం జరుగుతుంది.

### ఈ లక్ష్యాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్దిష్టమైన చర్యలు చేపట్టింది అవి :

- ప్రజలు కొత్త విషయాలు నేర్చుకుని సంపాదించేందుకు, ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు అవసరమైన చర్యలు.
- సమాజంలో పురుషులతో పాటు సమానావకాశాలు పొందేలా మహిళలకు సాధికారత.
- తమ భవిష్యత్తును తామే రూపొందించుకునే విధంగా ప్రజలకు పెట్టుబడి, మౌలిక సదుపాయాల కల్పన.
- రైతులు, పారిశ్రామిక వేత్తలు, వృత్తి నిపుణులు, తమ తమ రంగాల్లో విజయం సాధించేలా ఏర్పాట్లు.
- నాణ్యత గల పంటలు, అత్యున్నత ప్రమాణాలు గల ఉత్పత్తులు, అత్యుత్తమ సేవలు అందించేందుకు అధునాతన పద్ధతుల అవలంబన.

- రాష్ట్ర పరిపాలనలో ప్రజల వాణి వినిపించేలా, ప్రజలకు సముచిత భాగస్వామ్యం ఉండే విధంగా చర్యలు.
- జి.ఎస్.డి.పి.లోను, ఆదాయంలోను పెరుగుదల సాధించేందుకు వీలుగా వ్యవసాయ, పారిశ్రామిక, సర్వీసు రంగాలలో 19 గ్రోత్ ఇంజన్ల గుర్తింపు.
- వ్యవసాయ రంగంలో
  - కోళ్ళ పరిశ్రమ
  - పాడి పరిశ్రమ
  - పండ్ల తోటల పెంపకం
  - ధాన్యం
  - చేపలు
  - వ్యవసాయాధారిత పరిశ్రమలు



- పారిశ్రామిక రంగంలో
  - నిర్మాణం
  - గనుల తవ్వకం
  - ఔషధాల ఉత్పత్తి
  - చిన్నతరహా పరిశ్రమలు
  - ఎక్కువ మంది కార్మికులు పనిచేసే ఎగుమతుల పరిశ్రమలు (దుస్తుల తయారీ/ తోళ్ళ పరిశ్రమ వంటివి)
  - మౌలిక సదుపాయాలు
- సేవారంగం
  - ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ
  - పర్యాటక రంగం
  - లాజిస్టిక్స్ (Logistics)
  - విజ్ఞానాధార సర్వీసులు (Knowledge based services)
  - విద్య
  - ఆరోగ్యం
- ఈ 19 గ్రోత్ ఇంజన్ల ద్వారా ఉపాధికల్పనకు మార్గాలు సుగమమవుతాయి.
- వచ్చే 15-16 సంవత్సరాలలో 9 నుంచి 10 శాతం వృద్ధి రేటును సాధించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేస్తోంది.



## స్వయం ఉపాధి పథకాల స్థితి

- వనరుల్ని, మౌలిక వసతుల్ని సమర్థంగా సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా స్వయం ఉపాధి పథకాల విలీనం.
- 2002-03లో స్వయం ఉపాధి పథకం కింద లబ్ధిపొందిన వారి సంఖ్య 6,00,000
- మొత్తం పెట్టుబడి రూ.1,341 కోట్లు

## స్వయం సహాయక సంఘాలు

### (మహిళా ప్రాధాన్యత గ్రూపులు)

- డ్వాక్రా, డ్వాక్వా
- మహిళలకు, యువతకు సాధికారత కల్పించడమే స్వయం సహాయక గ్రూపుల సిద్ధాంతం.
- పొదుపు కార్యక్రమాల ద్వారా గ్రూపుల ఏర్పాటు.
- చిన్న సంస్థలకు సంస్థాగత రుణాలు, పరపతి సౌకర్యాలు నిరంతరం లభించేలా చూడటం.
- శిక్షణ, సామర్థ్యం పెంపుదలకు చర్యలు.
- గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మహిళల సామర్థ్యం పెంపుదలకు చర్యలు.



- ఇతరులను చూసి కొత్త విషయాలను తెలుసుకునేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో పర్యటనల ఏర్పాటు.
- వచ్చిన లాభాలను తమలో తాము పంచుకోవడం వంటివి.
- వనసంరక్షణ సమితులు - రైతుమిత్ర వంటి ఇతర స్వయం సహాయక గ్రూపులు కూడా ఈ కోవలోకే వస్తాయి.

## స్వయం ఉపాధి కల్పన

- సంస్థలద్వారా మానవ వనరుల అభివృద్ధికి ప్రభుత్వ సలహా పాత్ర
- స్వయం సహాయక గ్రూపుల కార్యక్రమాలు
  - పొదుపుతో ప్రారంభం
  - బ్యాంకుల ద్వారా రుణాలు
  - చిన్నపరిశ్రమల వ్యాపారాలు అభివృద్ధి
  - సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
  - ఉత్పత్తుల నాణ్యత పెరుగుదల
  - ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం

## స్వయం సహాయక బృందాల స్థితి

| | |
|---|---|
| ప్రస్తుతం ఉన్న డ్వాక్రా బృందాల సంఖ్య | 4,75,000 |
| సభ్యుల సంఖ్య | 65,40,000 |
| ప్రస్తుతం ఉన్న సీఎంఈవై బృందాల సంఖ్య | 70,000 |
| సభ్యుల సంఖ్య | 6,56,000 |
| వనసంరక్షణ సమితులు | 7,170 |
| సభ్యుల సంఖ్య | 14,13,000 |
| డ్వాక్వా పథకంలో ఏర్పాటైన బృందాలు | 66,000 |
| సభ్యుల సంఖ్య | 3,50,000 |




## ప్రభుత్వ ప్రోత్సాహకాలు

- అభివృద్ధిలో యువత, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం
- స్వయం సహాయక బృందాల స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు సంయుక్త వ్యూహం
- డ్వాక్రా, సి.ఎం.ఇ.వై., పి.ఎం.ఆర్.వై., జి.ఎస్.వై., ఎస్.జె.ఎస్.ఆర్.వై.లను ఉత్తమ స్వయం సహాయ బృందాలుగా తీర్చిదిద్దడం
- స్వయం సహాయ బృందాలకు రివాల్వింగ్ ఫండ్ల విడుదల
- స్వయం సహాయ బృందాల్ని బ్యాంకులతో అనుసంధానం చేసి రుణాల్ని ఏర్పాటుచేయడం

## ప్రభుత్వ ప్రోత్సాహకాలు

- రుణాల దరఖాస్తుపత్రాలపై స్టాంపుడ్యూటీ మినహాయింపు
- స్వయం సహాయక బృందాలు తయారుచేసే ఉత్పత్తుల మీద అమ్మకపు పన్ను మినహాయింపు
- 1.1.2004 నుంచి స్వయం సహాయక బృందాలకు ఇచ్చే రుణాలపై 50 శాతం వడ్డీ రాయితీ
- అన్ని జిల్లాల్లో శిక్షణ, టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు
- రాష్ట్ర స్థాయిలో స్మాల్ టెక్నాలజీస్ అభివృద్ధికి ఎస్.ఆర్.టి.ఆర్.టి. కృషి
- భారతీయ మార్కెట్, విదేశాల్లో భవిష్యత్‌ని రూపొందించుకొనేందుకు యువత, మహిళలకు ప్రాధాన్యం




**స్వయం ఉపాధి పథకాలు శాఖలవారీగా పనితీరు అమలు (2003-2004) డిసెంబర్ 2003 వరకు**

| పథకం/ కార్యక్రమం | ఫిజికల్ | | ఫైనాన్షియల్ (రూ.కోట్లలో) | |
|---|---|---|---|---|
| | లక్ష్యం | సాధించినవి | లక్ష్యం | సాధించినవి |
| ఎస్.జి.ఎస్.వై | 970860 | 934042 | 1119.25 | 806.51 |
| వెలుగు | 660000 | 266344 | 660 | 180.53 |
| పి.ఎం.ఆర్.వై. | 36800 | 17108 | 220.80 | 106.06 |
| మార్జిన్ మనీ, ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. | 148003 | 88315 | 124.57 | 71.17 |
| సి.ఎం.ఇ.వై. | 150000 | 32214 | 200.00 | 45.31 |
| డ్వాక్రా, ఎస్.జె.ఎస్.ఆర్.వై. | 309708 | 231334 | 250.00 | 92.72 |
| ఎస్.సి. కార్పొరేషన్ | 110000 | 80607 | 200.00 | 97.99 |
| మైనారిటీలు | 30702 | 29618 | 29.93 | 28.12 |
| ఖాదీ గ్రామీణ పరిశ్రమ | 474 | 261 | 15.80 | 9.50 |
| ఎస్.టి. కార్పొరేషన్ | 55775 | 85226 | 88.69 | 69.02 |
| వికలాంగులు | 1000 | 923 | 1.00 | 0.28 |
| లిడ్‌క్యాప్ | 15000 | 8409 | 5.62 | 3.18 |
| **మొత్తం** | **2488322** | **1774401** | **2915.68** | **1510.43** |



# విజయగాధలు

- ''డ్వాక్వా'' గ్రూప్‌లు పట్టణ పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.
- "డ్వాక్రా" గ్రూపులచే 95% పైగా రుణాలు వసూళ్ళు.
- డ్వాక్రా గ్రూప్‌లు పొదుపు చేసిన మొత్తం రూ.900 కోట్లు
- 2004 ఏప్రిల్ నాటికి కార్పస్ ఫండ్ రూ.2000 కోట్లు
- వచ్చే మూడు నాలుగేళ్ళలో అది 10 వేల కోట్లు అవుతుంది.
- డ్వాక్రా గ్రూప్‌లు 450 రకాలుపైగా వస్తువులు విక్రయిస్తున్నారు.



# రిక్రూట్‌మెంట్లు

- **రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎపిఎస్ఆర్‌టిసి)**

| | పురుషులు | మహిళలు |
|---|---|---|
| 1991-1994 | 15,762 | 46 |
| 1995-2003 | 30,479 | 5,401 |

- **ఎ.పి. ట్రాన్స్‌కో**

| | 1995-2003 |
|---|---|
| 1. అసిస్టెంట్ ఇంజనీర్లు | 1103 |
| 2. ఇతర పోస్టులు | 271 |
| మొత్తం | 1370 |

- **సింగరేణి కాలరీస్**

| | 1995-2003 |
|---|---|
| వివిధ కేటగిరిల పోస్టులు | 1511 |

# పెట్టుబడుల ద్వారా ఉపాధికల్పన

- రోడ్లు, రేవులు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం వంటి వాటిలో భారీ ఎత్తున ప్రభుత్వ పెట్టుబడులు.
- ఈ ప్రాజెక్టుల కాల వ్యవధి ఎక్కువ. ఆదాయం తక్కువైనా ఉపాధి కల్పనకు ఎక్కువ అవకాశాలు.

## వాటర్‌షెడ్ పథకం

- వాటర్‌షెడ్ పథకం కింద వినియోగం

| | |
|---|---|
| 2001-02 | రూ. 217.27 కోట్లు |
| 2002-03 | రూ. 234.28 కోట్లు |
| 2003-04 (నవంబరు దాకా) | రూ.140.29 కోట్లు |

- 2001-02లో వేతనం రూపంలో

| | |
|---|---|
| ఇచ్చినది | రూ.130.36 కోట్లు |
| కల్పించిన పని దినాలు | 233 లక్షలు |

## వాటర్‌షెడ్ పథకం

- 2002-03లో వేతనం రూపంలో

| | |
|---|---|
| ఇచ్చినది | రూ.135.46 కోట్లు |
| కల్పించిన పని దినాలు | 245 లక్షలు |

- 2003-04లో వేతనం రూపంలో

| | |
|---|---|
| ఇచ్చినది | రూ. 84 కోట్లు |
| కల్పించిన పని దినాలు | 1.22 లక్షలు |



# వాటర్‌షెడ్ పథకం

- మెట్ట ప్రాంతాలలో భూమి, నీటి నిర్వహణను మెరుగుపరచి గ్రామీణ నిరుపేదలకు జీవనోపాధి కల్పించే కార్యక్రమం.
- పనులు దొరక్క ఇతర ప్రాంతాలకు వలసపోయే గ్రామీణ కూలీలకు ప్రత్యక్ష ఉపాధి కల్పించడమే కాకుండా ఎక్కువమందికి ఉపాధి కల్పించేందుకు వాటర్‌షెడ్ కార్యక్రమం దోహదపడుతుంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం 275 లక్షల హెక్టార్లు. అందులో 42 శాతం అంటే 115 లక్షల హెక్టార్లు నిరుపయోగమైన, భూసారం క్షీణించిన భూములుగా గుర్తించి వీటిని వాటర్‌షెడ్ పథకాల కింద అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది.
- ఇప్పటివరకు 38.16 లక్షల హెక్టార్ల ప్రాంతం అభివృద్ధి కోసం 8618 వాటర్‌షెడ్లను మంజూరు చేయడం జరిగింది.
- 1995-96 నుంచి వాటర్‌షెడ్ కార్యక్రమాలపై పెట్టిన పెట్టుబడులు మొత్తం రూ.1289.57 కోట్లు.
- ప్రజల భాగస్వామ్యం గల వాటర్‌షెడ్ కమిటీలు/ వినియోగదారుల సంఘాలు/ స్వయం సహాయక సంఘాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది.
- వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ప్రజల వాటాగా ఇచ్చిన రూ.33.58 కోట్లను బ్యాంకులో జమచేసి నిర్మాణాల నిర్వహణకు వినియోగించడం జరుగుతుంది.

**వాటర్‌షెడ్ కార్యక్రమం ఫలితాలు**

| | | |
|---|---|---|
| విశ్లేషించిన వాటర్‌షెడ్ల సంఖ్య | - | 5600 |
| నీటిమట్టం పెరుగుదల (మీటర్లలో) | - | 2.00 |
| పునరుద్ధరణ జరిగిన బావుల శాతం | - | 44% |
| సాగులోకి అదనంగా వచ్చిన భూమి (ఎకరాలు) | - | 3,40,795 |
| పండ్ల తోటలు, అడవుల పెంపకం | - | 3,62,086 |
| పాల ఉత్పత్తిలో పెరుగుదల (లీటర్లు/రోజు) | - | 3,72,228 |
| కార్మికుల వలస తగ్గుదల | - | 57 శాతం |
| లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య | - | 12 లక్షలు |

## నీరు - మీరు - ప్రజా ఉద్యమం

### ఏడుదశల్లో నిర్వహణ

| దశ | ఫిజికల్ | పరిమాణం (లక్షల క్యూ.మీ.) | రూ. లక్షలలో | పని దినాలు |
|---|---|---|---|---|
| I | 479849 | 800.94 | 19077.94 | 31696566 |
| II | 425102 | 708.41 | 17985.82 | 28092550 |
| III | 775408 | 1095.05 | 29549.12 | 10099298 |
| IV | 733371 | 4165.65 | 54846.82 | 39015523 |
| V | 598825 | 3880.28 | 42422.46 | 7047138 |
| VI | 173411 | 2327.15 | 29329.17 | 4780655 |
| VII (21-12-03 వరకు) | 1394968 | 5545.11 | 48974.95 | 7982917 |
| మొత్తం | 4580934 | 18522.59 | 242186.28 | 128714647 |

## నీరు-మీరు

- రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్న నేపధ్యంలో మే 1వ తేదీ 2000 సంవత్సరంలో 12వ విడత జన్మభూమి సందర్భంగా నీరు-మీరు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.
- సుస్థిర జల సంరక్షణ, సమర్థ వినియోగం కోసం గ్రామీణ ప్రాంతాలలో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణాలు చేపట్టి పెద్దఎత్తున ఉపాధి కల్పించడం.
- వాటర్‌షెడ్ కమిటీలు, వన సంరక్షణ సమితులు, నీటి వినియోగదారుల సంఘాలకు నీరు-మీరు పనుల అప్పగింత.



### నీరు-మీరు కార్యక్రమాల పురోగతి

- మే 5, 2000 నుంచి డిసెంబరు 12, 2003 వరకు రూ.2422 కోట్లు ఖర్చు చేసి 18,523 లక్షల క్యూబిక్ మీటర్ల అదనపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం జరిగింది.
- 10 లక్షల హెక్టార్లలో కంటూర్ల తవ్వకం పనులు, 48,410 చెక్‌డ్యామ్‌లు, 58,379 ఊట చెరువులు, 65,428 కుంటల నిర్మాణం చేపట్టి వర్షపు నీటిని నిల్వచేయడం జరిగింది.



- చెరువులు కాల్వలు వంటి వాటిని పూడికలు తీసి, గండ్లు పూడ్చటంతో పాటు ఫీడర్ సప్లయ్ ఛానల్స్‌ను పునరుద్ధరించడం జరిగింది.

**ఫలితాలు :**

- 18,523 లక్షల క్యూబిక్ మీటర్ల అదనపు నీటి నిల్వ సామర్థ్యం - 130 టి.ఎం.సి.ల భూగర్భ జలాల రీఛార్జి.
- అదనపు నీటి వనరుల లభ్యత ఫలితంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అదనంగా ఆర్థిక వనరులు సమకూర్చుకోడానికి అవకాశాలు ఏర్పడ్డాయి.
- ఏడు దశల్లో 45,80,934 మందితో 18,522 క్యూబిక్ మీటర్ల పరిమాణం పనులు.
- 242186.28 లక్షల వ్యయం. 1383.92 లక్షల పని దినాలు.

## మైక్రో నీటిపారుదల పథకం

- రూ.1,120 కోట్ల ఖర్చుతో 22 లక్షల హెక్టార్ల భూభాగంలో వ్యవసాయం, పట్టుపరిశ్రమ, తోటలు, ఉద్యానవనాల పెంపకం.
- దీని ద్వారా భారీ ఎత్తున గ్రామీణ ఉపాధి కల్పన.

## మైక్రో - ఇరిగేషన్ కార్యక్రమం

### (సూక్ష్మ నీటిపారుదల పథకం)

- మైక్రో ఇరిగేషన్ పద్ధతుల ద్వారా రూ.1,120 కోట్ల ఖర్చుతో 22 లక్షల హెక్టార్లను సాగు చేయడం జరుగుతుంది.
- పూల తోటలు, పండ్ల తోటల పెంపకం, పట్టు పరిశ్రమ, వ్యవసాయ రంగాలకు ఊతం. గ్రామీణ ప్రాంతాలలో మైక్రో ఇరిగేషన్ ద్వారా పెద్దఎత్తున ఉపాధికల్పన అవకాశాలు ఏర్పడతాయి.

# ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు

- యువతకు, మహిళలకు ఉద్యోగాలు కల్పించే విషయంలో ప్రభుత్వం ఎంతో శ్రద్ధ కనబరుస్తోంది.
- సుపరిపాలనలో భాగంగా 1995-2003 మధ్యకాలంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వం కల్పించిన ఉద్యోగాల సంఖ్య ఈ విధంగా ఉంది.

| | 1989-94 | 1995-03 |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ | 1,742 | 2,338 |
| ఇతర రిక్రూటింగ్ సంస్థలు | 25,024 | 2,99,672 |
| మొత్తం | 26,766 | 3,02,010 |

**శాఖల వారిగా రిక్రూట్‌మెంట్ వివరాలు**

| | 1989-94 | 1995-20003 |
|---|---|---|
| • ఎ.పి. పబ్లిక్ సర్వీస్ కమీషన్ | 1,724 | 2,338 |
| **ఇతర రిక్రూటింగ్ సంస్థలు** | | |
| 1. విద్యా శాఖ | 16,234 | 2,34,866 |
| 2. వైద్య ఆరోగ్య శాఖ | - | 23,088 |
| 3. పశు సంవర్ధక శాఖ | 597 | 1,984 |
| 4. పోలీసు శాఖ | 7,346 | 29,534 |
| 5. ఇతర శాఖలు | 847 | 10,200 |
| 6. ఆర్.టి.సి. | - | 30,000 |
| మొత్తం | 26,766 | 3,30,000 |

## గ్రోత్ ఇంజన్లు

| వ్యవసాయం | పరిశ్రమ | సేవా రంగం |
|---|---|---|
| కోళ్ల పరిశ్రమ | నిర్మాణం | ఐ.టి. |
| పాడి పరిశ్రమ | గనుల తవ్వకం | పర్యాటక రంగం |
| ఉద్యానవనలు | ఫార్మాస్యూటికల్స్ | చిన్న తరహా సేవలు |
| బియ్యం | చిన్న తరహా పరిశ్రమలు | లాగిస్టిక్స్ |
| మత్స్య శాఖ | దుస్తులు, చర్మ వస్తువుల వంటి ఎగుమతి పరిశ్రమలు | విజ్ఞాన ఆధార సేవలు |
| వ్యవసాయ ఆధార పరిశ్రమలు | మౌలిక సదుపాయాలు | విద్య<br>ఆరోగ్య పరిరక్షణ |



# గ్రోత్ ఇంజన్లు

- రాష్ట్రంలో గుర్తించిన కొన్ని పటిష్టమైన రంగాల ఆధారంగా గ్రోత్ ఇంజన్లను (పురోగామి సాధకాలు) ఎంపిక చేయడం జరిగింది. ఆయా రంగాలలో ఆర్థికాభివృద్ధికి ఇవి దోహదపడతాయి. ప్రపంచీకరణ పర్యవసానంగా వచ్చే అవకాశాలను వినియోగించుకునేందుకు కూడా గ్రోత్ ఇంజన్లు తోడ్పడతాయి.
- వృద్ధిరేటు ఎక్కువగా ఉన్నట్లయితే పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునన్న ఆంధ్రప్రదేశ్ అనుభవాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఈ దిశలోనే ప్రభుత్వం ముందుకు నడవాలని భావిస్తోంది.
- పెరుగుదల రేటు ఎక్కువగా ఉంటే ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. తద్వారా సర్వీసుల రంగంలో ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి.

## ఉపాధి కల్పన

- సేవా రంగాలలో ఉపాధి కల్పన
- స్వయం ఉపాధి
  - ఉపాధి
  - యువత
  - సి.ఎం.ఇ.వై
- వేజ్ ఎంప్లాయ్‌మెంట్

## వివిధ కేటగిరిల ద్వారా ఉపాధి కల్పన

- విధాన నిర్ణయాలతో ఉద్యోగాలు
- పెట్టుబడుల ద్వారా ఉపాధి.
- పబ్లిక్ - ప్రైవేటు భాగస్వామ్యంతో ఉద్యోగావకాశాలు
- సర్వీసు రంగం ద్వారా ఉపాధికల్పన.
- స్వయం ఉపాధి పథకాలు
- వేతన ఉపాధి కార్యక్రమాలు

## ఉపాధి కల్పన

- ఉపాధి కల్పించే విధానం
- ఉపాధి కల్పనకు పెట్టుబడులు
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఉపాధి కల్పన
- సేవా రంగాలలో ఉపాధి కల్పన
- స్వయం ఉపాధి
- వేజ్ ఎంప్లాయ్‌మెంట్

## నూతన పారిశ్రామిక విధానం

- ప్రతిపాదిత పరిశ్రమల వద్దకే మౌలిక వసతులు సిద్ధం
- చిన్న తరహా పరిశ్రమలకు పెట్టుబడుల్లో 20 % సబ్సిడీ
- స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో 50 % మినహాయింపు
- వ్యవసాయం భూమిని పారిశ్రామిక అవసరాల కోసం మార్చడం తేలిక



## నూతన పారిశ్రామిక విధానం

- విద్యుత్ తయారీకి అనుమతి
- మౌలిక వసతుల కల్పనకు పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి నిధి వినియోగం
- పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన కొత్త ప్రాజెక్టులకు 10 % నీరు

## కార్మిక సంస్కరణలు

- ప్రధానమైన పనుల్లో కాంట్రాక్టు లేబర్‌కు అనుమతి.
- మహిళా కార్మికుల పనివేళల్లో వెసులుబాటు.
- ఎగుమతుల యూనిట్లు, పార్కులలోని యూనిట్లను ప్రజోపయోగ సర్వీసులుగా ప్రకటించడం.
- మెరుగైన కార్మిక సంబంధాల కోసం కార్మిక సంఘాలు, యాజమాన్యాల మధ్య తరచుగా సమావేశాల ఏర్పాటు.
- పార్కులు, ఎక్స్‌పోర్ట్ యూనిట్లలో కార్మికుల సౌలభ్యం కోసం స్పెషల్ ఎన్‌క్లేవ్ బిల్లు.

## ఫుడ్ ప్రాసెసింగ్ విధానం

- 10 శాతం అదనపు సబ్సిడీ
- విద్యుత్ ఛార్జీల్లో మినహాయింపు- యూనిట్‌కి రూ.1.75 పై
- స్థలం రిజిస్ట్రేషన్‌పై 50 శాతం స్టాంపు డ్యూటీ మినహాయింపు
- ఫుడ్ పార్కులలో రూ. 2 లక్షల వరకూ 5 శాతం వడ్డీ సబ్సిడీ, ఇతర ప్రాంతాలలో లక్ష రూపాయలకు ఈ సౌకర్యం అమలవుతుంది

## ఫుడ్ ప్రాసెసింగ్ విధానం

- ఫామ్ గేట్‌ల వద్ద పరికరాలపై 50 శాతం సబ్సిడీ
- మార్కెట్ సెస్ చెల్లింపుల్లో మినహాయింపు
- ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అవసరమయ్యే వస్తువులకు అమ్మకపు పన్ను రాయితీ
- మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధి

# ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ

**"ఆంధ్రప్రదేశ్ అవలంబిస్తున్న ఆహార విధానం దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కావాలి"**

- **ఎం.ఎస్. స్వామినాధన్ రీసెర్చి ఫౌండేషన్ 24 నవంబర్ 2003లో విరుధ్‌నగర్‌లో నిర్వహించిన సదస్సు డిక్లరేషన్.**

## చిన్నతరహా పారిశ్రామిక విధానం - సులభతరమైన విధానాలు

- 65 ప్రధాన కాలుష్య కారక పరిశ్రమలు తప్ప మిగిలిన వాటికి పొల్యూషన్ క్లియరెన్స్ తేలిగ్గా లభిస్తుంది.
- సులభతరమైన సామాన్య వార్షిక రిటర్న్‌లు, రిజిస్టర్‌లు.
- పరిశ్రమలు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమలు.




## చిన్నతరహా పారిశ్రామిక విధానం - సులభతరమైన విధానాలు

- తనిఖీ విధానాలు వ్యవస్థీకృతం - ముందస్తు సమాచారంతో సంయుక్తంగా వార్షిక తనిఖీలు చేపట్టడం.

## చిన్నతరహా పారిశ్రామిక విధానం - సులభతరమైన విధానాలు

- కాలుష్యం వెదజల్లని పరిశ్రమలకు జోనల్ నిబంధనల నుంచి మినహాయింపు.
- 30 హెచ్‌పీ లోపు కరెంటు వాడే పరిశ్రమలకు ముందస్తు అనుమతిలో మినహాయింపు.
- 75 హెచ్‌పీ లోపు కరెంటు వాడే పరిశ్రమలకు ఫ్యాక్టరీలుగా ముందస్తు అనుమతిలో మినహాయింపు




## పెట్టుబడులు - 22వ స్థానం నుంచి 2వ స్థానానికి

- గత ఎనిమిదేళ్ల కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య పెరిగింది. పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల సంఖ్య ఆశాజనకంగా ఉండడంతో ఉపాధి అవకాశాలు మెరుగయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. 2020 నాటికల్లా పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రతి ఏటా 11 శాతం అభివృద్ధి రేటును సాధించడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చునని అంచనా.

- 1995-2000 మధ్య సాధించిన పారిశ్రామిక పెరుగుదల రేటు 5.35 శాతం కాగా, విజన్ 2020 నాటికి లక్ష్యంగా నిర్ణయించుకున్న 5.30 శాతాన్ని ఇది అధిగమించింది.

- మాధ్యమిక రంగంలో జిఎస్‌డిపి 1.4 రెట్లు పెరుగుదల. 1995-96లో ఇది రూ.15,241 కోట్లు ఉండగా 2002-03 నాటికి రూ.21,280 కోట్లకు పెరిగింది.

### పెట్టుబడుల ప్రతిపాదనలు - ఉద్యోగ అవకాశాలు

- 1990-95 మధ్య కాలానికి 1995-2003 సంవత్సరానికి మధ్యలో అందిన పెట్టుబడుల ప్రతిపాదనలను, ఉద్యోగాల సంఖ్యను పోల్చి చూపినప్పుడు ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. 1995-2003 మధ్య కాలంలో లభించిన ఉద్యోగాల సంఖ్య ఎక్కువగా ఉంది.



| | 1990-95 | 1995-2003 |
|---|---|---|
| పెట్టుబడుల ప్రతిపాదనల సంఖ్య | 1,637 | 3,367 |
| పెట్టుబడుల మొత్తం (రూ.కోట్లలో) | 38,654 | 1,37,869 |
| ఉద్యోగాల సంఖ్య (ఉపాధి లభించిన వ్యక్తులు) | 3,02,582 | 4,64,286 |

- బిజినెస్‌టుడే - గ్యాలప్ సర్వే ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలలో కెల్లా ఆకర్షణీయమైన పెట్టుబడులు పెట్టేందుకు అనువైన రెండవ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు.

- 1995లో ఆంధ్రప్రదేశ్‌కు 22వ స్థానం లభించింది. 1999లో 3వ ర్యాంకు సంపాదించి, 2003 నాటికి మన రాష్ట్రం రెండవ స్థానంలో నిలిచింది.



- దేశంలో మహారాష్ట్ర తర్వాత పెట్టుబడులకు అనువైన గమ్యస్థానం ఆంధ్రప్రదేశ్ అని బిజినెస్ టుడే పత్రిక తన సర్వేలో తేల్చి చెప్పింది.

- కరెంటు, ఇంటర్నేషనల్ బ్యాండ్ విడ్త్, పట్టణ రవాణా సదుపాయాలు తక్కువ వ్యయంతో మానవ వనరుల లభ్యత... తదితర అంశాలు ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతున్నాయి.

- ప్రపంచ బ్యాంకు - భారత పారిశ్రామిక మండలి సమాఖ్య (సిపిఐ) 2002లో నిర్వహించిన సర్వేలో... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉత్తమమైన వాతావరణం నెలకొని ఉందని పేర్కొన్నారు.

- మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల తర్వాత ఎక్కువ సంఖ్యలో పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ప్రతిపాదనలు అందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నమోదయింది.

- 1991 నుంచి జూలై, 2003 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 1,37,693 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు అందాయి.

- మహారాష్ట్ర తర్వాత ఎన్ఆర్ఐ పెట్టుబడులు మన రాష్ట్రంలోనే ఎక్కువ.

- ఆంధ్రప్రదేశ్‌కు రూ.555.8 కోట్ల విలువ గల 78 ప్రతిపాదనలు ఎన్ఆర్ఐల నుంచి అందగా మహారాష్ట్రకు రూ.1169 కోట్ల విలువ గల 108 ప్రతిపాదనలు అందాయి.

## పారిశ్రామిక ప్రగతి

| వ్యవధి | యూనిట్ల సంఖ్య | పెట్టుబడులు (కోట్లలో) |
|---|---|---|
| 1990-95 | 80015 | 6398.5 |
| 1995-03 | 251273 | 21197.67 |
| మొత్తం | 331288 | 27596.17 |

**సగటు పెట్టుబడులు**

90-95 - 1000.8 కోట్ల రూ.

95-03 - 2020 కోట్లరూ.

## పెట్టుబడులు - చిన్నతరహా పరిశ్రమలు

| వ్యవధి | యూనిట్ల సంఖ్య | పెట్టుబడులు (కోట్లలో) |
|---|---|---|
| 1990-95 | 79508 | 1394.5 |
| 1995-03 | 249770 | 4725.23 |
| మొత్తం | 329278 | 6119.73 |

**సగటు పెట్టుబడులు**

90-95 - 278.5 కోట్ల రూ.

95-03 - 590.65 కోట్లరూ.



## 1995-03 నాటికి కల్పించిన మొత్తం ఉద్యోగాలు - 18,52,531

- భారీ, మధ్యతరహా - 2,02,785
- చిన్నతరహా - 13,20,402
- ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన - 3,29,344

## ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఉపాధి కల్పన

ప్రైవేట్ రంగం పెట్టుబడులు పెట్టేందుకు లాభసాటిగా ఉన్న రంగాల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రాధాన్యతా అంశాలుగా తీర్చిదిద్దవచ్చు. ఇందుకు సంబంధించి మూలధనం, స్థలం వంటి వాటిల్లో పెట్టుబడులు పెట్టవచ్చు ఇది భారీగా ఉపాధి కల్పనకు దారితీస్తుంది

## ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఉపాధి కల్పన

- అప్పెరల్ పార్కులు
- లెదర్ పార్కులు
- అంతర్జాతీయ విమానాశ్రయం
- ఔషధ రంగం
- ప్రత్యేక ఆర్థిక మండళ్లు
- బయోటెక్ పార్కులు

## ఉపాధి కల్పనా విధానం

- 1996లో ఐ.టి. మరియు ఐ.టి. ఆధారిత సేవల విస్తృత సామర్థ్యాన్ని రాష్ట్రప్రభుత్వం గుర్తించింది. ఐ.టి. రంగంలోకి పెద్దఎత్తున నిధుల్ని రప్పించేందుకు తగిన సమర్థమైన విధానాన్ని రూపొందించారు.

**విధానం :**

- ఐ.టి. మరియు ఐ.టి. ఆధారిత సేవల విధానం ప్రధాన ఉద్దేశం ఉపాధి కల్పన, సంపద సృష్టి



## ఉపాధి కల్పనా విధానం

**ఈ విధానంలో కల్పించిన ప్రోత్సాహకాలు**

- విద్యుత్ చార్జీల్లో రిబేటు
- పెట్టుబడుల్లో సబ్సిడీలు
- ఉద్యోగాలు కల్పించినందుకు గాను ఒక్కొంటికి 20 వేల రూపాయల చొప్పున స్థలం ఖరీదులో రిబేటు సౌకర్యం
- ఉద్యోగాల సంఖ్య పెంచేందుకు ఇది ఉపయోగపడును
- నిపుణులైన ఉద్యోగుల్ని తీర్చిదిద్దేందుకు తగిన శిక్షణ సౌకర్యాలు కల్పించడం

## మౌలిక వసతులు

- 1995 నాటికి రాష్ట్రంలో ఐ.టి. పార్కులు లేవు
- 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం సామర్థ్యం గల హైటెక్ సిటీ ఏర్పాటు
- ప్రైవేట్ రంగంలో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం గల ఐ.టి. పార్కుల ఏర్పాటు
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం సొంత ఐ.టి. ప్రాంగణాలు
- 25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం గల ఐ.టి. పార్కులు, సొంత ఐ.టి. ప్రాంగణాలు

## ప్రధాన ఐ.టి. సంస్థలు

- ప్రోత్సాహకర విధానాలు, మౌలిక వసతులు - వీటికి తోడు ఉత్సాహభరిత మార్కెటింగ్ వ్యూహం ఫలితంగా అనేక ప్రధానమైన ఐ.టి. సంస్థలు రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించాయి

## ప్రధాన ఐ.టి. సంస్థలు

- మైక్రో సాఫ్ట్
- డెల్
- ఒరాకిల్
- కంప్యూటర్ అసోసియేట్స్ (సి.ఎ.)
- కన్ వెర్జీస్
- కేన్
- వానెన్ బర్గ్
- ఇన్ఫోసిస్
- టి.సి.ఎస్.
- మెంటర్ గ్రాఫిక్స్
- సత్యం
- విప్రో
- విజువల్ సాఫ్ట్
- ఇన్ఫోటెక్



## ప్రధాన ఐ.టి. సంస్థలు

- మోటరోల
- నోకియా
- ఇంటర్ గ్రాఫ్
- విల్కో ఏడీపీ
- హెచ్.ఎస్.బి.సి.
- కాన్‌బే
- బాన్
- ఇంటెలి గ్రూప్
- డెలోయిట్
- సైప్రస్ సెమీ కండక్టర్స్
- టానింగ్

## రాష్ట్రంలో ఐటి రంగం ద్వారా ఉపాధి

| సంవత్సరం | మొత్తం ఉద్యోగులు |
|---|---|
| 1996-97 | 4500 |
| 1997-98 | 8700 |
| 1998-99 | 12000 |
| 1999-2000 | 25500 |
| 2000-2001 | 48700 |
| 2001-2002 | 64700 |
| 2002-2003 | 71445 |
| డిసెంబర్ నాటికి | 81000 |

**ప్రధాన నగరాలలో ఉద్యోగాలు**

| | |
|---|---|
| బెంగుళూరు | 1,91,000 |
| నోయిడా | 1,11,000 |
| చెన్నయ్ | 96,000 |
| హైదరాబాద్ | 81,000 |
| ముంబయ్ | 80,000 |
| పుణె | 51,000 |

## పరోక్ష ఉపాధి

- నిర్మాణం
- హోటళ్లు
- రెస్టారెంట్లు
- రవాణా
- విద్యా సంస్థలు
- గృహనిర్మాణం
- స్టోర్స్, సూపర్ మార్కెట్‌లు
- క్రీడలు
- ఆసుపత్రులు
- ఆరోగ్యపరిరక్షణ
- ట్రావెల్స్
- పర్యాటక రంగం
- ప్రింటింగ్
- అడ్వర్‌టైజింగ్
- ఫెసిలిటీస్ మెయింటినెన్స్
- డొమెస్టిక్ సపోర్ట్ వగైరా

- 1:4 నిష్పత్తిలో కల్పించిన పరోక్ష ఉద్యోగాల సంఖ్య - 2.85 లక్షలు

## ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం

- 2008 నాటికి మార్కెట్‌లో 35 శాతం వాటాని ఆంధ్రప్రదేశ్ హస్తగతం చేసుకొంటుందని మెకిన్సే అంచనా . . . !

| | |
|---|---|
| ఉపాధి | 5.5 లక్షలు |
| పరోక్ష ఉపాధి | 22 లక్షలు |



## పబ్లిక్ - ప్రైవేటు పార్టనర్‌షిప్ ద్వారా ఉపాధికల్పన

- ప్రభుత్వం గుర్తించిన ప్రాధాన్యతా రంగాలలో తమ వంతు పెట్టుబడి పెట్టి ఉపాధికల్పనలో తోడ్పడేందుకు ప్రైవేటు సంస్థలు ముందుకు వస్తున్నాయి. పబ్లిక్ - ప్రైవేటు పార్టనర్ షిప్ కింద ప్రారంభించే పరిశ్రమలకు భూమి, అనుమతుల మంజూరు వంటి సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. ఈవిధంగా నెలకొల్పే పరిశ్రమల వల్ల అధికసంఖ్యలో ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

## అప్పారెల్ - టెక్స్‌టైల్ పార్కులు

- రాష్ట్ర ప్రభుత్వం 5 అపారెల్ ఎక్స్‌పోర్ట్ పార్కులను, 12 టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. వీటి ద్వారా 2010 నాటికల్లా 25 వేల కోట్ల రూపాయల మొత్తం ఎగుమతులు సాధించడమే కాకుండా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి.
- 14 కోట్ల వ్యయంతో హైదరాబాద్ సమీపంలోని గుండ్లపోచంపల్లిలో అపారెల్ పార్కుల అభివృద్ధి. దుస్తుల తయారీ కోసం ఎనిమిది చోట్ల గార్మెంట్స్ మాన్యుఫాక్చరింగ్ సెంటర్లు. విశాఖలో అపారెల్ పార్కుల ఏర్పాటుకు సన్నాహాలు.
- గుండ్లపోచంపల్లిలోని అపారెల్ పార్కు ద్వారా దాదాపు నాలుగువేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించాయి.
- చేనేత బజార్ల ఏర్పాటు ద్వారా 7,35,000 ఉపాధికల్పన ప్రభుత్వ లక్ష్యం.
- అన్ని జిల్లాల్లో శాశ్వత చేనేత బజార్ల ఏర్పాటుకు కృషి.
- మొత్తం 40 కోట్ల రూపాయల వ్యయంతో సిరిసిల్ల (కరీంనగర్ జిల్లా) పోచంపల్లి (నల్గొండ) పామిడి (అనంతపురం), మెదక్, రాయదుర్గం (అనంతపురం) చీరాల (ప్రకాశం)లలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు.
- రాష్ట్ర వ్యాప్తంగా 94 లెదర్ పార్కుల ఏర్పాటు. 72 మినీ లెదర్ పార్కులతో 7.42 లక్షల మంది పేద చర్మకారులకు ఉపాధి.

## 2010 నాటికి చేనేత మరియు టెక్స్‌టైల్ రంగం

(రూ. లక్షల్లో)

| | అప్పెరల్ | చేనేత మరియు పవర్‌లూం రంగం | మొత్తం |
|---|---|---|---|
| ప్రత్యక్ష ఉపాధి | 8.00 | 2.00 | 10.00 |
| పరోక్ష ఉపాధి | 2.00 | 3.00 | 5.00 |
| మొత్తం | 10.00 | 5.00 | 15.00 |

**లెదర్ పార్కులు**

- రాష్ట్రంలో తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి "లిడ్‌క్యాప్" ద్వారా లెదర్ పార్కులను ఏర్పాటు చేయడం జరుగుతోంది.
- తద్వారా 7.42 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం. రానున్న 4 ఏళ్లలో 73 మినీ లెదర్ పార్కులు, 15 మీడియం లెదర్ పార్కులు, 6 మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతోంది.
- ఇటువంటి పలు పథకాలతో గ్రామస్థాయి నుంచి పేదరికం నిర్మూలించి, స్వశక్తిపై ఆధారపడే యువతరాన్ని ప్రోత్సహించాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

## మౌలిక వసతులు నిర్మాణంలో ఉన్న మినీ పార్కులు - 16

| ప్రదేశం | జిల్లా |
|---|---|
| జమ్మికుంట | కరీంనగర్ |
| ఘనాపూర్ స్టేషన్ | వరంగల్ |
| పోలేపల్లి | మహబూబ్‌నగర్ |
| ఆర్మూర్ | నిజామాబాద్ |
| నూజివీడు | కృష్ణా |
| ఆడిగొప్పుల | గుంటూరు |
| రాచర్ల | ప్రకాశం |
| కంబాకం | చిత్తూరు |



## మౌలిక వసతులు నిర్మాణంలో ఉన్న మినీ పార్కులు - 16

| ప్రదేశం | జిల్లా |
|---|---|
| రేణిగుంట | చిత్తూరు |
| అడ్డపూసల | విజయనగరం |
| దొరవారిసత్రం | నెల్లూరు |
| జి.కొండూరు | కృష్ణా |
| ఎల్లారెడ్డి | నిజామాబాద్ |
| నరసరావుపేట | గుంటూరు |
| బిజినేపల్లి | మహబూబ్‌నగర్ |
| మల్లెమడుగు | ఖమ్మం |

## మీడియం - మెగా పార్కులు (నిర్మాణ దశలో)

### మీడియం పార్కులు

రాంపూర్ - వరంగల్ జిల్లా

కూనూరు - నల్గొండ జిల్లా

కంబాకం - చిత్తూరు జిల్లా

### మెగా పార్కులు

గచ్చిబౌలి - రంగారెడ్డి జిల్లా

జి.డి. నెల్లూరు - చిత్తూరు జిల్లా

కృష్ణపట్నం - నెల్లూరు జిల్లా

- జినోమ్ వ్యాలీ - 600 చ.కి.మీ.
- బయోటెక్ పార్క్ - ఫేజ్-1 - 140 ఎకరాలు
  ఫేజ్-2 - 290 ఎకరాలు

- ఐసిఐసిఐ నాలెడ్జ్ పార్క్ - 200 ఎకరాలు
  ఫేజ్ 1 అండ్ 2 - భర్తీ అయ్యాయి.
- మూడవదశ ప్రతిపాదనలో ఉంది.
  మొత్తం పెట్టుబడి - రూ.252 కోట్లు.
  (ప్రభుత్వ వాటా రూ.58 కోట్లు)
  ప్రత్యక్ష ఉపాధి (సైంటిఫిక్ /టెక్నికల్) - 8,000
  పరోక్ష ఉపాధి - 25,000

## సర్వీసు రంగం ద్వారా ఉపాధి

- సేవా రంగాన్ని ప్రస్తుతం ఉన్న దానికన్నా 16 రెట్లు ఎక్కువగా విస్తరించవలసిన అవసరం ఉందని అంచనా. ఏటా 12 శాతం విస్తరణ.
- 2020 నాటికల్లా ఆర్థిక వ్యవస్థలో 60% సర్వీసు రంగానిదే. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో సేవారంగం ద్వారా ఎక్కువ ఉద్యోగావకాశాలు.

## పర్యాటక రంగం ద్వారా ఉపాధికల్పన

- టూరిజం రంగంలో పెట్టుబడుల ద్వారా పెద్దఎత్తున ఉపాధికల్పన.
- ప్రతి పదిలక్షల రూపాయల పెట్టుబడికి 89 ఉద్యోగాలు (ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి)
- విదేశీ మారక ద్రవ్యానికి ప్రధాన మార్గం.
- 1998-2001 మధ్యకాలంలో కర్నాటక రూ.817 కోట్ల విలువైన 18 టూరిజం ప్రాజెక్టులను నిర్వహించగా ఆంధ్రప్రదేశ్ రూ.784 కోట్ల విలువైన 78 ప్రాజెక్టులను నిర్వహించింది.
- 1998-2003 నాటికి పబ్లిక్, ప్రైవేటు రంగాలకు సంబంధించి రూ.1760 కోట్ల పెట్టుబడులతో 219 ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది.
- వీటిలో 81 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 71 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 67 ప్రారంభమయ్యాయి.
- ప్రతి 17 మంది స్వదేశీ టూరిస్టుల వల్ల ఒకరికి ఉపాధి లభిస్తుంది.
- ప్రతి ఒక్క విదేశీ టూరిస్టు వల్ల ఒకరికి ఉద్యోగం.
- స్వదేశీ టూరిస్టు సగటున తన పర్యటనలో రూ.705 రూపాయలు ఖర్చు చేస్తుండగా విదేశీ టూరిస్టు రూ.7438 వ్యయం చేయడం జరుగుతుంది.





## పర్యాటక రంగం

### ఉపాధి అవకాశాలు - ఇతర రాష్ట్రాలతో పోలిక లక్షల్లో

| సంవత్సరం | కేరళ | ఆంధ్రప్రదేశ్ | ఉత్తరప్రదేశ్ | కర్ణాటక |
|---|---|---|---|---|
| 1998 | 4.55 | 23.38 | 32.30 | 9.55 |
| 1999 | 4.90 | 25.74 | 35.10 | 11.64 |
| 2000 | 5.04 | 29.02 | 46.59 | 12.67 |
| 2001 | 5.15 | 31.55 | 48.01 | 9.69 |
| 2002 | - | 46.59 | - | - |

## పర్యాటక రంగం

### ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఉపాధి అవకాశాలు

- ఉత్తర ప్రదేశ్ తరువాత స్థానం రాష్ట్రానిది
- 1998-2003ల మధ్య అదనంగా
  23 లక్షల 21 వేల మందికి ఉపాది కల్పన
- ప్రస్తుతం 46.59 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి

# పర్యాటక రంగం

## విదేశీ పర్యాటకులు

| సంవత్సరం | కేరళ | ఆంధ్రప్రదేశ్ | ఉత్తరప్రదేశ్ | కర్ణాటక |
|---|---|---|---|---|
| 1998 | 189941 | 78976 | 783000 | 249836 |
| 1999 | 202173 | 86310 | 822150 | 229720 |
| 2000 | 209933 | 78713 | 848000 | 208000 |
| 2001 | 208830 | 67147 | 795000 | 140708 |
| 2002 | 232564 | 210810 | 109464 | 59545 |
| 2003 | - | - | 447158 | - |

# పర్యాటక రంగం

## స్థూల జాతీయోత్పత్తిలో పర్యాటక రంగ వాటా

| సంవత్సరం | రూ. కోట్లలో | వాటా |
|---|---|---|
| 1998 | 6186 | 5.38 |
| 1999 | 6814 | 5.44 |
| 2000 | 7823 | 5.60 |
| 2001 | 8416 | 5.60 |
| 2002 | 10489 | 6.37 |
| 2003 | 16826 | - |



# ఉపాధికల్పన - అంచనాలు

- ట్రేడ్ అండ్ కామర్స్ రంగాల ద్వారా 2001-02 నాటికి 51.42 లక్షలు.
- రవాణా రంగం ద్వారా 21.44 లక్షలు.
- బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల ద్వారా 67.56 లక్షలు.

# గృహ నిర్మాణం

## 1995-2003 మధ్యకాలంలో నిర్మించిన ఇళ్లు - వ్యయం

- రూ.4069 కోట్ల ఖర్చుతో 25,80,000 బలహీన వర్గాల గృహాల నిర్మాణం. (ఎ.పి. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్)
- రూ.249.50 కోట్ల వ్యయంతో రాష్ట్ర హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో 14,257 ఇళ్ల నిర్మాణం.
- హౌస్‌ఫెడ్ ఆర్థిక సహాయంతో 109.13 కోట్ల వ్యయంతో 9,623 గృహాల నిర్మాణం.
- మొత్తం రూ.4527.63 కోట్ల ఖర్చుతో 26,03,880 ఇళ్లను నిర్మించడం జరిగింది.



# క్రీడలు - మౌలిక సదుపాయాలు

- రాష్ట్రంలో క్రీడల కోసం 300 కోట్ల రూపాయల విలువ గల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది.
- మండల స్థాయిలో ఇండోర్, ఔట్‌డోర్, మినీ స్టేడియాల నిర్మాణం చేపట్టడం జరిగింది.
- జిల్లా స్థాయిలో స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్, ఔట్‌డోర్, మినీ స్టేడియాల నిర్మాణం, వాటర్ స్పోర్ట్స్ నిర్వహణ.
- రాష్ట్ర స్థాయిలో స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాలు, టెన్నిస్ కాంప్లెక్స్, సైక్లింగ్ వెలోడ్రోమ్, హాకీ స్టేడియం, బాక్సింగ్ హాల్, వాటర్ స్పోర్ట్స్, షూటింగ్ రేంజ్, జిమ్నాసియం వంటి క్రీడా మౌలిక వసతులు.
- 1989-94 మధ్యకాలంలో వీటిలో కేవలం 11 ప్రాజెక్టులు మాత్రమే ప్రారంభించినా ఒకటి కూడా పూర్తికాలేదు. 1995-2004 మధ్య 51 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 86 నిర్మాణ దశలో ఉన్నాయి.



## ఉపాధికల్పనపై అంతర్జాతీయ యువజన సదస్సు

- 2003 డిసెంబర్ 14 నుంచి 18వ తేదీ వరకు యువజన ఉపాధికల్పన సదస్సును నిర్వహించడం జరిగింది.
- 44 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.
- ఉపాధికల్పన కోసం 10 ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు "యస్" అకాడమీ ఏర్పాటు - ఐక్యరాజ్యసమితికి చెందిన ఆరు సంస్థల సహకారం.

## విద్యా సంస్థల్లో కల్పించిన ఉద్యోగాలు

| విద్యాలయాలు | 1995లో | 2003లో | సీట్ల సంఖ్య | ఉద్యోగాలు |
|---|---|---|---|---|
| ఇంజనీరింగ్ కళాశాలలు | 32 | 225 | 65,960 | 11,580 |
| వైద్య కళాశాలలు | 10 | 27 | 3,350 | 1,700 |
| బి. ఫార్మసి | 6 | 28 | 1,620 | 880 |
| డెంటల్ కాలేజీలు | 2 | 16 | 1,200 | 840 |
| ఎం.సి.ఎ. | 45 | 272 | 13,555 | 2,270 |
| పాలిటెక్నిక్ | 90 | 104 | 20,250 | 350 |
| బి.ఇ.డి. కాలేజీలు | 45 | 275 | 3,350 | 5,750 |
| డిగ్రీ కళాశాలలు | 736 | 1295 | 3,50,696 | 27,950 |
| జూనియర్ కళాశాలలు | 1537 | 3043 | 5,60,000 | 75,300 |
| పాఠశాలలు | 63,522 | 91,009 | - | 4,12,305 |

## యువత - ఉపాధికల్పన - సి.ఎం.ఇ.వై.

- యువతకు స్వయం ఉపాధి పథకాలకు ప్రోత్సాహమిచ్చే మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన వినూత్నమైన పథకం - సి.ఎం.ఇ.వై.
- మొత్తం 70 వేల గ్రూపుల ఏర్పాటు.
- 6.5 లక్షల మంది సభ్యులు.
- దేశం మొత్తం మీద యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పథకం సి.ఎం.ఇ.వై. మాత్రమే.
- గ్రామ, మండల స్థాయిలో అమలవుతున్న నీరు-మీరు వంటి ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించే బాధ్యత సి.ఎం.ఇ.వై. గ్రూపులకు అప్పగించడం జరిగింది. పనికి ఆహార పథకం, నీరు-మీరు కార్యక్రమాల పనులను డిజిటల్ కెమెరాల సహాయంతో డాక్యుమెంటేషన్ చేసే బాధ్యత కూడా సి.ఎం.ఇ.వై. గ్రూపులదే.



- ఎస్‌టిడి బూత్‌లను ఇంటర్నెట్ కియోస్కులుగా అప్‌గ్రేడ్ చేయడం.
- ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌ల రిక్రూట్‌మెంట్ కోసం యువతకు శిక్షణ.
- 10 వేల మంది ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ దళాలలో శిక్షణ పొందారు.



### సి.ఎం.ఇ.వై

| | |
|---|---|
| వ్యవధి | 1996-2003 |
| మొత్తం బృందాలు | 38,615 |
| సభ్యులు | 3.5 లక్షలు |
| ప్రాజెక్టు వ్యయం | రూ. 400.98 కోట్లు |
| టర్నోవర్ | రూ.1236.00 కోట్లు |
| కార్యకలాపాలు | 176 |

### సి.ఎం.ఇ.వై

(రంగాల వారీ)

| | |
|---|---|
| సేవా రంగం | 23,223 గ్రూపులు |
| వ్యవసాయ ఉత్పత్తులు | 6,670 గ్రూపులు |
| వాణిజ్యం | 8,725 గ్రూపులు |

### సి.ఎం.ఇ.వై - డిజిటల్ కెమెరాలు

| | |
|---|---|
| ఇచ్చిన కెమెరాల సంఖ్య | 837 |
| చిత్రించిన పనుల సంఖ్య | 8,18,500 |
| వచ్చిన రాబడి | రూ. 2,22,46,063 |

## విజయగాధలు

- ఏడాదికి కోటి రూపాయలుపైగా టర్నోవర్ సాధించిన సీఎంఈవై బృందాలు - 3
- ఏడాదికి 50 లక్షలకుపైగా టర్నోవర్ సాధించిన సీఎంఈవై బృందాలు - 12
- మొత్తం సీఎంఈవై బృందాల్లో ఏడాదికి 10లక్షలకుపైగా టర్నోవర్ సాధించినవి - 25%
- పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల్ని కూడా డ్వాక్రా బృందాలు చేపట్టాయి.

## ప్రభుత్వ ప్రోత్సాహకాలు

- సీఎంఈవై బృందాలు నడుపుతున్న ఎస్‌టీడీ బూతుల్ని ఇంటర్నెట్ కియోస్కులుగా అభివృద్ధి చేయడం.
- సైన్యం, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల భర్తీకి యువతకు శిక్షణ ఇవ్వడం.

## వేజ్ ఎంప్లాయ్‌మెంట్

- రూ. 50 లక్షలు టర్నోవర్ దాటిన యువజన సంఘాలు - 12
- రూ. 10 లక్షలు టర్నోవర్ దాటిన యువజన సంఘాలు - 25 శాతం
- మలేసియాలో జరిగిన అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌లో భాగస్వామ్యం
- టోపీల తయారీలో లక్ష టర్నోవర్ దాటిన తిరుపతి సంఘాలు



## వేజ్ ఎంప్లాయ్‌మెంట్

### పనికి ఆహార పథకం

- కరవు పీడిత గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించేందుకు ఆగస్టు 2001 నుంచి రాష్ట్రప్రభుత్వం భారీ ఉపాధి పథకాన్ని చేపట్టింది
- దీనివల్ల సహాయం పొందుతున్న వ్యవసాయ కూలీలు- 1.38 కోట్లు
  చిన్న, మధ్యతరహా రైతులు - 0.80 కోట్లు

## వేజ్ ఎంప్లాయ్‌మెంట్

### పనికి ఆహార పథకం

- 2001-03 కాలంలో కేంద్రప్రభుత్వం
  విడుదల చేసిన బియ్యం - 49.70 లక్షల మె.టన్నులు
  వినియోగించినది - 48.70 లక్షల మె.టన్నులు
  కల్పించిన పనిదినాలు - 55.91 కోట్లు
- 5 వేల కోట్ల విలువైన బియ్యం పంపిణీ
- మరో రూ. 152 కోట్లు మాచింగ్ గ్రాంట్ రూపంలో వ్యయం

ల సంఖ్య

సంఖ్య

## సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (ఎస్‌జిఆర్‌వై)

- గ్రామీణ ప్రాంతాల్లో వేతన ఉపాధి కల్పించేందుకు వీలుగా ఉపాధి హామీ పథకం/ జవహర్ రోజ్‌గార్ యోజన (జవహర్ గ్రామ సమృద్ధి యోజన) పథకాలను విలీనం చేసి 'సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన' (ఎస్‌జిఆర్‌వై) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగింది.
- 1997-98లో రూ.549.62 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి 806.08 లక్షల పనిదినాలను కల్పించడం జరిగింది.
- 2003-04 సంవత్సరానికి గాను (నవంబర్ 2003 వరకు) రూ.257.05 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి 239.03 లక్షల పనిదినాలను కల్పించడం జరిగింది.
- 1997-98 నుంచి 2003 వరకు మొత్తం రూ.2366.12 కోట్లు విడుదల చేసి 2881.75 లక్షల పని దినాలను కల్పించడం జరిగింది.

## స్వయం ఉపాధి కల్పన

- సంస్థాగత నిర్మాణం ద్వారా మానవ వనరులను అభివృద్ధి పరచేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు పాత్ర నిర్వహిస్తోంది.
- ఉపాధికల్పన రంగంలో వివిధ కార్యక్రమాలను విలీనం చేయడం వంటివి. స్వయం సహాయక సంఘాలు మైక్రో క్రెడిట్ వంటి పొదుపు చర్యల ద్వారా మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌గా మారడం, చిన్నతరహా టెక్నాలజీని ఉపయోగించుకుని నాణ్యతగల ఉత్పత్తుల తయారీ చేయడం, మార్కెట్ ప్రమోషన్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం జరుగుతోంది.
- రానున్న 4-5 సంవత్సరాలలో పేదరికాన్ని నిర్మూలించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బిసిఎల్) ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళను, యువతి లేదా యువకుడిని స్వయం సహాయ గ్రూప్‌లో సభ్యులుగా నమోదు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతోంది.

## ముగింపు

- యువకులకు, మహిళలకు, ఉపాధి కల్పించడమే కాకుండా తద్వారా సమాజం మొత్తం అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.
- దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది.
- ప్రపంచ మార్కెట్లతో పోటీ పడే శక్తి మనకుంది.
- గ్లోబలైజేషన్‌కు అనుగుణంగా పనిచేసి ఫలితాలు సాధించడం మన ప్రస్తుత కర్తవ్యం.
- మహిళలు, యువకులు పురోగమిస్తున్న తీరు చూస్తుంటే మనం ప్రపంచంలోనే నంబర్‌వన్ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది.
- మనం గ్రామీణ ఉత్పత్తులకు విదేశాలలో కూడా గిరాకీ పెరిగింది.
- అవకాశాలు అందుకోవడం - పురోగమించడం మాత్రమే మనం చేయాల్సింది.
- అలా చేస్తే స్వర్ణాంధ్రప్రదేశ్ త్వరలోనే ఆవిర్భవిస్తుంది.
- ప్రభుత్వం కల్పించే వివిధ ఉపాధి అవకాశాలను చక్కగా ఉపయోగించుకొని మన యువత ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం కావాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తోంది.

రాష్ట్ర ప్రజలపైన ప్రభుత్వానికి ఎంతో నమ్మకం ఉంది. "మనం ఏదైనా సాధిస్తాం - చేసి చూపిస్తాం!" అనే నినాదంతో ముందుకు సాగుదాం.

****